## పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్: ఎమ్మెల్యే విజయుడు


ఎమ్మెల్యే విజయుడికి వినతి పత్రం అందజేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు

రాజోళి, జూలై 15: కేసీఆర్ సారథ్యంలోని ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు అండగా నిలిచిందని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అన్నారు. సోమవారం మండలంలోని రాజోళి, మాన్‌దొడ్డి, ముండ్లదిన్నె, తుమ్మిళ్ల తదితర గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరైన లబ్ధిదారులకు నేరుగా తమ ఇండ్లకు వెళ్లి చెక్కులు అందజేశారు. బీఆర్ఎస్ శ్రేణులు ప్రజలకు అండగా ఉంటూ సమస్యలను తమ దృష్టికి తేవాలని ఎమ్మెల్యే సూచించారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్యశ్రేణులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

***వేతనాలు పెంచాలని వినతి***

అలంపూర్, జూలై 15: అంగన్‌వాడీ టీచ్చర్ల వేతనాలు పెంచాలని ఎమ్మెల్యే విజయుడుకు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సభ్యులు కోరారు. ఈ మేరకు కర్నూలులో ఎమ్మెల్యేను కలిసి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషిచేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

## బాలల హక్కుల రక్షణకు కృషి చేద్దాం

- రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రజిని



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జడ్జి రజిని

వనపర్తి టౌన్, జూలై 15 : బాలల హక్కుల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రెండో అదనపు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి రజిని సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో న్యాయ సేవా సాధికార సంస్థ ఆధ్వర్యంలో బాలల హక్కులు అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలలు చెడును దూరం చేసి విజ్ఞానాన్ని పొందే మార్గంలో పయనించాలన్నారు. విద్యార్థులు సన్మార్గంలో పయనించేందుకు ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు, విద్యావంతులు, సంఘాలు , సంస్థలు తగిన చొరవ చూపాలన్నారు. ఈ సదస్సులో లోక్‌అదాలత్ చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ బాలనాగయ్య, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ న్యాయవాది సంఘం ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, న్యాయవాది నరేందర్‌బాబు, హెచ్‌ఎం తారాబాయి, ఉపాధ్యాయులు నరేశ్‌కుమార్, శివారెడ్డి, రవిప్రకాశ్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, లోక్ అదాలత్ సిబ్బం ది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను కేటాయించాలి


నాగల్‌కడ్మూర్ పాఠశాలను పరిశీలిస్తున్న మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

అమరచింత, జూలై 15 : మండలంలోని నాగల్‌కడ్మూర్ ఉన్నత పాఠశాలకు అవసరమైన ఉపాధ్యాయులను కేటాయించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి వనపర్తి డీఈవో గోవిందరాజులును ఆదేశించారు. సోమవారం గ్రామం మీదుగా వెళ్తున్న ఎమ్మెల్యే పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలల్లో మొత్తం 150మంది పైగా విద్యార్థులు ఉండగా కేవలం ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, పాఠశాలకు ఉపాధ్యాయులను కేటాయించాలని గ్రామస్తులు జగన్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్ ఎమ్మెల్యేకు విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే డీఈవోకు ఫోన్ ద్వారా సమస్యలను వివరించారు. ప్రభుత్వం ఇటీవల చేపట్టిన బదిలీలో ఇక్కడ పని చేసిన వారు ఇతర ప్రాంతాలకు వెళ్లారని వారి స్థానంలో ఉపాధ్యాయులను కేటాయించాలని ఎమ్మెల్యే డీఈవోను ఆదేశించారు.

## బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి

- వనపర్తి ఎస్పీ ఆర్.గిరిధర్


పోలీస్ ప్రజావాణిలో ఫిర్యాదులను స్వీకరిస్తున్న ఎస్పీ ఆర్.గిరిధర్

వనపర్తి టౌన్, జూలై 15 : బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీ ఆర్.గిరిధర్ కిందిస్థాయి సిబ్బందికి సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ఎస్పీ ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదారులతో ఆయన స్వయంగా మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తామన్నారు. ప్రజావాణిలో 4 భూఫిర్యాదులు, ఒకటి సాధారణ ఫిర్యాదు మొత్తం 5 ఫిర్యాదులు అందాయని ఆయన చెప్పారు.

## 'రాజ్యాధికారంతోనే ఎస్టీ జాబితా సాధ్యం'

ఉండవెల్లి/అలంపూర్, జూలై 15: రాజ్యాధికారంతోనే వాల్మీకి బోయలను ఎస్టీ జాబితా చేర్చే అవకాశం ఉన్నదని ఏపీ మాజీ మంత్రి, గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ పేర్కొన్నారు. మండలంలోని అలంపూర్ చౌరస్తాలోని ఓ పంక్షన్ హాల్‌లో వాల్మీకి ఐక్య పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దిలేటి, శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం అలంపూర్ నియోజకవర్గ మాజీ ప్రజాప్రతిధుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జయరామ్‌తోపాటు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, వైస్‌ఆర్సీపీ ఎమ్మెల్సీ అలంపూర్ మధుసూధన్‌బాబు హాజరై వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజాకార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయరామ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చేస్థానిక ఎన్నికల్లో వాల్మీకి బోయలకు అధిక సంఖ్యలో సీట్లు కేటాయించి గెలిపించే బాధ్యతలు స్వీకరించాలని డిమాండ్ కోరారు. అనంతరం అలంపూర్ నియోజకవర్గ మాజీ ప్రజాప్రతినిధులను శాలువా, పూలమాలతో సన్మానించారు. అలాగే జోగుళాంబ బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను సోమవారం పలువురు ప్రముఖులు వేర్వేరు సందర్భాల్లో దర్శించుకున్నారు. ఈవో అర్చకులతో కలిసి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో ఏడీసీసీ మాజీ చైర్మన్ వీరాంజనేయులు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి కృష్ణమ్మ, అలంపూర్ ఆలయ కమిటీ మాజీ చైర్మన్ కృష్ణయ్య నాయుడు, వాల్మీకి ఐక్య పోరాట సంఘం ఉండవెల్లి మండలాధ్యక్షుడు రమణ, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.


మాజీ ప్రజాప్రతినిధులను సన్మానిస్తున్న ఏపీ నేతలు

# కాంగ్రెస్ ద్వంద్వ వైఖరికి నిదర్శనం

- అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణచలేరు
- బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్య
- నిరుద్యోగుల ఉద్యమాలకు సంపూర్ణ మద్దతు

అయిజ, జూలై 15: నిరుద్యోగులపై ఉక్కుపాదం మోపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ద్వంద్వ వైఖరికి నిదర్శనమని బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు కుర్వ పల్లయ్య ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీల మేరకు ఏటా రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్ విడుదల, మెగా డీఎస్సీ నోటిఫికేషన్, గ్రూప్ 2, 3 పోస్టుల పెంపు, డీఎస్సీ పరీక్షల వాయిదా, గ్రూప్ -1 మెయిన్‌కు 1:100 పద్ధతిలో అభ్యర్థులను పిలవాలనే డిమాండ్లతో సోమవారం తలపెట్టిన చలో సెక్రటేరియట్ ముట్టడికి బయలుదేరేందుకు సిద్ధంగా ఉన్న నిరుద్యోగ జాక్, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు కుర్వ పల్లయ్య, నిరుద్యోగ నాయకులు రాముడు, దర్వేశ్, విజయ్, బీచుపల్లి, సుభాన్, బ్రహ్మం, షఫీ, మోహన్‌రెడ్డి, జమ్మన్నగౌడ్, ప్రవీణ్‌ను ముందస్తుగా అరెస్టు చేసి ఠాణాకు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై ఎస్సై విజయ్ భాస్కర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా పల్లయ్య మాట్లాడుతూ.. పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాసే విధంగా ప్రభుత్వం వ్యవహరించడం చట్టవిరుద్ధమన్నారు. నిరుద్యోగుల ఉద్యమాలకు బీఆర్ఎస్ సంపూర్ణంగా మద్ధతు ఉంటుందన్నారు. వీరికి బీఆర్ఎస్ సీనియర్ నేతలు నాగర్‌దొడ్డి వెంకట్రాములు, బల్గెర హన్మంతు, మద్దిలేటి సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో మోనేశ్, తిరుమల్ నాయుడు, కామేశ్, తిమ్మప్ప, నాగేంద్ర ఉన్నారు.

***గద్వాల మంలంలో..***

గద్వాల అర్బన్, జూలై 15 : పీడీఎస్‌యూ మాజీ జిల్లా అధ్యక్షుడు రాజు, విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు రాజు, మురళీ కృష్ణ, మన్యం తదితరులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు, ప్రజాస్వామిక వాదులు ఈ అక్రమ అరెస్టు నిర్బంధాలను ఖండించాలని విజ్ఞప్తి చేశారు.

***ముందస్తు అరెస్ట్‌లు***

వపనర్తి టౌన్, జూలై 15: వనపర్తి పట్టణ ఎస్సై జయన్న విద్యార్థి సంఘాల నేతలను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ ఠాణాకు తరలించారు. మొత్తం 15 మందికి ముందస్తు అరెస్ట్ చేసినట్లు ఎస్సై చెప్పారు. అరెస్టయిన వారిలో ఎస్ఎఫ్ఐ, ఏబీవీపీ నాయకులు ఆది, అర్జున్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు బచ్చురాం, విద్యార్థి సంఘాల నేతలు తదితరులు ఉన్నారు.



కొత్తకోటలో..
అమర చింతలో..
నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు
అయిజ ఠాణా వద్ద బీఆర్ఎస్వీ, నిరుద్యోగ జాక్ నాయకులు

***గట్టు మండలంలో..***

గట్టు, జూలై 15 : చలో సెక్రటేరియట్ ముట్టడిని కట్టడి చేయడానికి బీఆర్ఎస్ నాయకులు అంగడి బస్వరాజు, తిమ్మప్ప, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు హాలీంపాషాను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు.

***డీఎస్సీని వాయిదా వేయాలి***

ఎర్రవల్లి చౌరస్తా, జూలై 15: డీఎస్సీని మూడునెలలు వాయిదా వేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మాట్లాడుతూ.. నీళ్లు, నిధులు, నియామకాల కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులు నేడు ఉద్యోగాలకు కొట్లాడాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల డిమాండ్లను నెరవేర్చకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. అంతకుముందు బీఎస్పీ జిల్లా అధ్యక్షుడితోపాటు ఉపాధ్యక్షుడు మణికుమార్‌ను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి ఠాణాకు తరలించారు.

***అమరచింత మండలంలో..***

అమరచింత, జూలై 15 : అమరచింతలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు తోకలి రమేశ్‌తోపాటు ఏబీవీపీ మండల నాయకుడు మహేందర్‌ను ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం సొంతపుచికతుపై విడుదల చేశారు.

***గోపాల్‌పేట మండలంలో..***

గోపాల్‌పేట, జూలై 15: చలో సెక్రటేరియట్‌ను కట్టడి చేసేందుకు మండలంలోని ఆయా పార్టీల నాయకులను పోలీసులు మందస్తు అరెస్టు చేశారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడిచిపెట్టారు.

***కొత్తకో మండలంలో..***

కొత్తకోట, జూలై15 : అక్రమ అరెస్టులతో విద్యార్థుల ఉద్యమాన్ని ఆపలేరని బీఆర్ఎస్ విద్యార్థి నాయకుడు జనుంపల్లి కిరణ్ అన్నారు. మెగా డీఎస్సీ, గ్రూప్-2, గ్రూప్-3 పోస్టులను పెంచాలని, వాటి పరీక్ష తేదీలను వాయిదా వేయాలని, సచివాలయం ముట్టడిలో భాగంగా సోమవారం ఆయనను పోలీసులు అరెస్టు చేసి కొత్తకోట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం విడిచిపెట్టారు.

***ఖిల్లాఘణపురం మండలంలో..***

ఖిల్లాఘణపురం, జూలై 15 : డీఎస్సీ, గ్రూపు 2 పరీక్షలను వాయిదా వేయాలని బీజేవైఎం రాష్ట్ర కమిటీ హైదరాబాద్‌లోని గాంధీనగర్‌లో శాంతియుత ర్యాలీకి పిలుపునిచ్చింది. ఈ ర్యాలీకి బయల్దేరి వెళ్తున్న ఆయనను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

***బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్***

పెద్దమందడి, జూలై 15: బీజేవైఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరుద్యోగుల శాంతియుత ధర్నాకు మద్దతు తెలపడం కోసం సోమవారం బయల్దేరి వెళ్తున్న బీజేపీ మండల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం వదిలిపెట్టారు. అరెస్టయిన వారిలో బీజేపీ మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ, మండల ఉపాధ్యక్షుడు కిషన్‌నాయక్, బీజేవైఎం నేతలు మోహన్‌నాయక్, కరుణాకర్, మహేశ్, శంకర్, రాములు, సురేశ్, రామకృష్ణ, శివ, రమేశ్ ఉన్నారు.

# వన మహోత్సవ లక్ష్యాన్ని వందశాతం సాధించాలి

- జోగుళాంబ గద్వాల కలెక్టర్ సంతోష్

గద్వాల, జూలై 15 : వన మహోత్సవ లక్ష్యాలను వంద శాతం సాధించాలని కలెక్టర్ సంతోష్ ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్‌లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, నర్సింగరావు, జిల్లా అధికారులతో కలిసి కలెక్టర్ మొక్కలు నాటి స్ఫూర్తి నింపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. భావితరాల మనుగడకు మొక్కలు నాటి పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా 15లక్షల మొక్కలు నాటేందుకు జిల్లాకు లక్ష్యం నిర్ణయించినట్లు కలెక్టర్ తెలిపారు. గ్రామాలకు 2.8లక్షల మొక్కలు ఇప్పటికే పంపిణీ చేశామని అన్ని గ్రామ, మండల స్థాయిలో ఎంపీడీవోలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటడం ప్రారంభించామన్నారు.ఇప్పటి వరకు జిల్లాలో 35శాతం మొక్కలు నాటినట్లు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీసీఈవో కాంతమ్మ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కనాటి నీరు పోస్తున్న కలెక్టర్ సంతోష్

***ఫిర్యాదులు త్వరగా పరిష్కరించాలి***

ప్రజా ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని కలెక్టర్ సంతోష్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 48 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం వహించొద్దని సూచించారు. ప్రజావాణిలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, నర్సింగరావు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

***చేనేత కార్మికులను ఆదుకోవాలి***

రాజోళి, జూలై 15: చేనేత కార్మికులను ఆదుకోవాలని రాజోళి చేనేత శ్రామిక సేవా సమితి సభ్యులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో చేనేత కార్మికుల సమస్యలపై కలెక్టర్ సంతోష్‌కు వివిధ సమస్యలపై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నిషాక్, రఫీ, కృష్ణ, శివ, చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## 'గట్టు'కు నిధులు కేటాయించాలి

- సీఎం రేవంత్‌ను కోరిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల


సీఎంను కలిసిన ఎమ్మెల్యే బండ్ల

గద్వాల అర్బన్, జూలై 15 : నియోజకవర్గంలోని పెండింగ్‌లో ఉన్న గట్టు ఎత్తుపోతల పథకం రిజర్వాయర్ నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కోరారు. సోమవారం హైదరాబాద్‌లోని సీఎం క్యాంపు కార్యాలయంలో సీఎంను ఎమ్మెల్యేరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో గట్టు ఎత్తిపోతల పథకం నీటి సామర్థ్యాన్ని పెంచుతూ నిర్మాణానికి నిధులను విడుదల చేయాలని సీఎం కోరారు. అలాగే గద్వాల ప్రాంతంలో నిలిచిన అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేసే విధంగా నిధులను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విషయంపై సీఎం సానుకులంగా స్పందిస్తూ అభివృద్ధి పనులను పూరిచేసే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

- ఎస్పీ తోట శ్రీనివాసరావు

గద్వాల అర్బన్, జూలై 15 : సమస్యల పరిష్కారం కోసమే పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ తోట శ్రీనివాస రావు పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని జిల్లా పోలీస్ శాఖ కార్యాలయంలో సోమ వారం నిర్వహించిన ప్రజవాణి కార్యక్రమానికి 18ఫిర్యాదులు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల సమస్యలపై పోలీసులు విచారణ చేపట్టి త్వరగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## విద్యుత్ శాఖ డీఈఈగా శ్రీనివాసులు

- ఎస్ఈగా ఇన్‌చార్జి బాధ్యతలు

వనపర్తి, జూలై 15 : వనపర్తి జిల్లా విద్యుత్ శాఖకు డివిజన్ ఇంజినీర్‌గా శ్రీనివాసులు సోమవారం కార్యాలయంలో మొదటగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం అదనపు ఇన్‌చార్జి సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా కూడా బాధ్యతలను స్వీకరించినట్లు ఎస్ఈ శ్రీనివాసులు తెలిపారు. గతంలో నాగర్‌కర్నూల్ ఏడీగా పనిచేశానని, పదోన్నతిపై సిరిసిల్ల, మిర్యాలగూడలో డీఈగా పనిచేసి బదిలీపై వనపర్తి జిల్లా డీఈగా వచ్చినట్లు తెలిపారు. దీనితో పాటు వనపర్తి విద్యుత్ ఎస్ఈగా కూడా అదనపు బాధ్యతలను ప్రభుత్వం కల్పించినట్లు ఆయన తెలిపారు.

## లక్ష్యాలను చేరుకోవాలి

అలంపూర్, జూలై 15: గ్రామీణ స్థాయిలో మహిళా సంఘాలు నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని డీపీఎం రామ్మూర్తి పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా స్త్రీశక్తి పథకాలు, 2024-25కు సంబంధించిన లక్ష్యాలను వెల్లడించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఆశాబేగం, సీసీలు, గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

వనపర్తి టౌన్, జూలై 15 : తెలంగాణ ప్రభుత్వం రైతాంగానికి పోడు భూముల హక్కుల పట్టాలను ఇవ్వాలని, భూ సమస్యలను సమగ్రంగా పరిశీలించి పరిష్కరించాలని సంయుక్త కిసాన్ మోర్చా రాష్ట్ర కన్వీనర్ జక్కుల వెంకటయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రజా కవి జనజ్వాల, జిల్లా నాయకులు బాలయ్య, మురళి తదితరులు ఉన్నారు.

## దోమల మందు పిచికారీ

వనపర్తి, జూలై 15 : జిల్లా కేంద్రంలోని పలు ప్రభుత్వ రెసిడెన్సియల్ పాఠశాలలు, హాస్టళ్లల్లో దోమల నివారణ మందును సోమవారం వైద్యాశాఖ ఆధ్వర్యంలో పిచికారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఏఎల్‌వో టీమ్ లీడర్ గంధం రాజు మాట్లాడుతూ వానకాలంలో దోమలు వృద్ధి చెందకుండా బ్రీడింగ్ చక్కర్స్‌తో మందును పిచికారీ చేస్తామని తెలిపారు. దోమల ద్వారా వచ్చే జ్వరాల గురించి పిల్లలకు అవగాహన కల్పించామన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లోహిత, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గద్వాలటౌన్, జూలై 15 : జిల్లాలో విస్తారంగా వానలు పడుతుండడంతో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇన్‌చార్జి డీఎంహెచ్‌వో శశికళ సోమవారం ప్రకటనలో తెలిపారు. ఇంటి పరిసరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో ఉన్నాయని, వ్యాధులు సోకినప్పుడు వెంటనే దవాఖానలో చికిత్స తీసుకోవాలన్నారు.

## రేషన్ బియ్యం పట్టివేత

వనపర్తి, జూలై 15 : మండలంలోని పెద్దగూడెంలో ఓ ఇంట్లో నిల్వ ఉంచిన 60క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లై అధికారులు పోలీసుల సహకారంతో పట్టుకున్నట్లు డీఎస్‌వో శ్రీనాథ్ తెలిపారు. కొత్తకోటకు చెందిన కురుమూర్తి గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని సేకరించి పెద్దగూడెంలో ఓ ఇంట్లో దాచిపెట్టి అధిక ధరకు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నట్లు గ్రామస్తులు సమాచారం అందించారు. 94 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని ఎంఎల్ఎస్ పాయింట్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి రూరల్ పోలీస్‌స్టేషన్‌కు అప్పగించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ మధు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ కార్యకర్తకు ఘన నివాళి

ధరూరు, జూలై 15 : మండలంలోని ర్యాలంపాడుకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్త హోటల్ రామిరెడ్డి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ వైస్ ఎంపీపీ పచ్చర్ల సుదర్శన్‌రెడ్డి సోమవారం బాధితుడి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగ ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.కార్యక్రమంలో పీఎస్ఆర్ యూత్ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

ధరూరు, జూలై 15 : షార్ట్ సర్క్యూట్‌తో టీవీ పేలి ఇళ్లు దగ్ధమైన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని గుడ్డెందొడ్డి గ్రామంలో సోమవారం ఉదయం 6:30 గంటల సమయంలో మదనపల్లి పెద్ద కిష్టన్న ఇంట్లో టీవీ వద్ద షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగి సామన్లు, బెడ్‌షీట్లు పూర్తిగా కాలిపోయినట్లు తెలిపారు.

## ఎస్పీకి శుభాకాంక్షలు

వపనర్తి టౌన్, జూలై 15 : ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన రావుల గిరిధర్‌కు సోమవారం సామాజికవేత్త డాక్టర్ పోరరవీందర్‌రెడ్డి పూలబొకే ఇచ్చిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఊరూరా పీర్ల సందడి

అయిజ, జూలై 15: అస్సైదులా హారతి.. కాళ్ల గజ్జల ఇమ్మతి, దూల దలరే ఖాసీమా.. దుమ్మలేపురా ఖాసీమా.. అంటూ వివిధ రకాల పాటలు, నృత్యాలు, బొడ్డెమ్మలతో అలావ్ చుట్టూ ఆడిపాడుతూ యువకులు, మహిళలు ఉత్సాహంగా గడుపుతున్నారు. మొహర్రం సందడి గ్రామాల్లో నెలకొన్నది. అయిజ మున్సిపాలిటీతోపాటు మండలంలోని వివిధ గ్రామాల్లో పీర్ల సందడి కనిపిస్తున్నది. పట్టణంలోని ఒల్లూరుపేట, కోట్ల వీధి, మడ్డిగుంత కాలనీలతోపాటు భూంపురం, మేడికొండ, ఉత్తనూరు, పులికల్, ఉప్పల, బైనపల్లి తదితర గ్రామాల్లోని చావిడీల్లో పీర్లు కొలువు దీరాయి. కులమతాలకతీతంగా భక్తులు పీర్లకు పూజలు చేస్తున్నారు. భక్తులు, యువకులు, మహిళలు అలాయ్.. బలాయ్ ఆడుతూ.. కాలక్షేపం చేస్తున్నారు. ఈనెల 17న పీర్లు ఏటికి పంపే వరకు భక్తిశ్రద్ధలతో పూజలు చేస్తారు. పీర్లు కొలువు దీరడంతో పిల్లలు, పెద్దలతో చావిడీ వద్ద సందడి నెలకొన్నది.

## ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

- ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, జూలై 15 : జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ముందస్తు జాగ్రత్తలు చర్యలు చేపట్టాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి జిల్లా అధికారులతోపాటు వెబ్‌ఎక్స్ ద్వారా తాసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లతో వర్షాభావ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మరో రెండు, మూడు రోజులు వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణశాఖ సూచించినందున ఎక్కడా ఆస్తి, ప్రాణం నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టం జరిగితే నివేదిక సిద్ధం చేసి పంపించాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని, కుంగిపోయిన స్తంభాలు గుర్తించి మార్చాలని, వైర్లు కిందికి వేలాడకుండా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు.

***ఫిర్యాదులపై అలసత్వం వద్దు***

ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం ప్రదర్శించొద్దని కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హెచ్చరించారు. ప్రజావాణికి మొత్తం 58 ఫిర్యాదులను వచ్చాయని, వాటిని నమోదు చేసి సమస్య పరిష్కారంపై కలెక్టరేట్, ఫిర్యాదుదారుడికి సమాచారం అందించాలన్నారు. ఈ సందర్భంగా పెద్దగూడెంకు చెందిన బీచుపల్లి తన కుమారుడు దివ్యాంగుడని, తనకి మూడు చక్రాల వాహనం అందించాలని కలెక్టర్‌ను అభ్యర్థించగా.. కలెక్టర్ వెంటనే సంక్షేమ శాఖ ద్వారా ట్రై సైకిల్‌ను అందజేశారు.

***'అమ్మ ఆదర్శ' పనులను పూర్తిచేయాలి***

అమ్మ-ఆదర్శ పాఠశాలల పనులు త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను హెచ్చరించారు. జిల్లా విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన వెబ్ ఎక్స్‌లో అమ్మ ఆదర్శ పాఠశాలలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటి వరకు పూర్తికాని పాఠశాలల్లో ఈనెల చివరి వరకు పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేశ్, అధికారులు, వెబ్‌ఎక్స్‌లో తాసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.


ట్రై సైకిల్ అందజేస్తున్న కలెక్టర్ సంచిత్ గంగ్వార్

## 'అమ్మమాట- అంగన్‌వాడీబాట' ప్రారంభం

మల్దకల్, జూలై 15 : మండలకేంద్రంతోపాటు సద్దలోనిపల్లి వివిధ గ్రామాల్లో అమ్మమాట-అంగన్‌వాడీ బాట కార్యక్రమానికి సంబంధించిన ర్యాలీని సోమవారం ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, సీడీపీవో కమలాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీడీపీవో కమలాదేవి మాట్లాడుతూ ఈనెల 15 నుంచి 20వ తేదీ వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయన్నారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మీరంగమ్మ, మహేశ్వరమ్మ, వెంకటేశ్వరమ్మ, సువర్ణ, సురేఖమ్మ, ఆయాలు పాల్గొన్నారు.


పైపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

***అంగన్‌వాడీల ర్యాలీ***

గట్టు, జూలై 15 : అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమంలో భాగంగా బలిగేరలో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రెండున్నర ఏళ్ల నుంచి 6ఏండ్లవరకు వయస్సు కలిగిన చిన్నారులను విధిగా అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో హెచ్‌ఎం దీనావతి, పీఎస్ సురేశ్, అంగన్‌వాడీ కార్యకర్తలు లక్ష్మీశోభ, అలివేలమ్మ, కవిత పాల్గొన్నారు.

***పైపాడులో అంగన్‌వాడీల ర్యాలీ***

వడ్డేపల్లి, జూలై 15:మండలంలోని పైపాడులో అమ్మలామాట అంగన్‌వాడీ బాట కార్యక్రమం సూపర్ వైజర్ వెంకటేశ్వరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. పిల్లను తప్పకుండా ప్రభుత్వ బడిలో చేర్పించాలని ముఖ్యంగా అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటలు, పాటల ద్వారా చదువు నేర్పిస్తారని, మంచి పౌష్టికాహారం అందిస్తారని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివుడు, ఏఎన్‌ఎం లక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడాన్ని అలవాటు చేసుకోవాలి

గట్టు, జూలై 15 : మొక్కలు నాటడాన్ని ప్రతిఒక్కరూ అలవాటు చేసుకోవాలని ఎంపీడీవో చెన్నయ్య, ఎస్‌వో గుంటి గోపిలత అన్నారు. వన మహోత్సవంలో భాగంగా మండల మహిళా సమాఖ్య కార్యాలయం, కస్తూర్బా పాఠశాల ఆవరణలో వేర్వేరుగా మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపీవో మహేశ్, ఏపీవో సాంబశివుడు, ఏపీవో స్వామి, కసూర్బా పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

***ఘనంగా వనమహోత్సవం***

మల్దకల్, జూలై 15 : మండల కేంద్రంలో ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్‌అండ్‌బీ రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. అలాగే పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై ఈశ్వరయ్య ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ నర్సన్న, సీనియర్ అసిస్టెంట్ సూర్యప్రకాశ్‌రెడ్డి, ఏపీవో సౌజన్య పాల్గొన్నారు.

***నాటిన ప్రతిమొక్కనూ కాపాడాలి***

అలంపూర్, జూలై 15: నాటిన ప్రతిమొక్కనూ కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని క్యాతూరు పంచాయతీ కార్యదర్శి దేవకి అన్నారు. సోమవారం గ్రామంలోని రైతు వేదిక వద్ద మొక్కలు నాటారు.

***ప్రతిమొక్కనూ రక్షించుకుందాం***

అయిజ రూరల్, జూలై 15: ప్రతి మొక్కనూ రక్షించుకుందామని ఎంపీడీవో వెంకటయ్య పేర్కొన్నారు. వన మహోత్సవంలో భాగంగా సోమవారం మండలంలోని గుడిదొడ్డిలో కమ్యూనిటీ ప్లాంటేషన్‌లో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఏపీవో లాలునాయక్, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

***ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి***

ఇటిక్యాల, జూలై 15:ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలని ఎంపీడీవో మహ్మద్ అజర్‌మొహియుద్దీన్ సూచించారు. సోమవారం మహిళా సంఘం అధ్యక్షురాళ్లు, ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంఅనంతరం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటారు.